batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

23 అక్టోబర్ 2026
శుక్రవారం

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక

## అలయ్ బలయ్

మాజీ గవర్నర్ దత్తాత్రేయను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

6 లో






# ఊగిసలాటలో పదోన్నతులు

- ఒకే డివిజన్ – సిఆర్ కై రెండు జాబితాలు
- 13న డిఈఈ, 14న జెఏఓ సంతకంతో జారీ
- ఇందులో ఏది నిజం ....?

2 లో

ఒకే డివిజన్ నుంచి సిఆర్ కోసం రెండు జాబితాలు జారీ అయ్యాయి. ఇందులో ఏది నమ్మాలో తెలియని పరిస్థితి జాబితాలో ఉన్నవారిలో నెలకొంది. లైన్ మెన్ నుంచి లైన్ ఇన్స్పెక్టర్ పదోన్నతి పొందేందుకు సీనియారిటీ ననుసరించి సి ఆర్ (కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్, రహస్య నివేదిక) అవసరమై ఉంటుంది. దీనికి గాను జాబితాలో ముందున్న వారిని అనుసరించి పదోన్నతి పొందేవారి పేర్లతో సిఆర్ తీసుకురావాలని డివిజనల్ కార్యాలయం నుంచి అడుగుతుంటారు. ఓ అండ్ ఎం సిబ్బంది కావడంతో వీరి జాబితాను డిఈఈ జారీ చేస్తారు.సిఆర్ : డిఈఈ పదోన్నతి పొందేందుకు జాబితాలో పేరు ఉన్న లైన్ మెన్ (ఉద్యోగి) ఐదేళ్ళ లోపు తాను పని చేసిన విభాగాలలోని ఏఈల నుంచి సి ఆర్ తీసుకోవాలి.పని చేసినప్పుడు శాఖా పరంగా అవకతవకలకు పాల్పడ్డారా, చర్యలు ఉన్నాయా అని చూసి ప్రవర్తనను పరిగణనలోకి తీసుకొని వారికి ఏఈ పాయింట్లు వేసి ఇస్తారు. దీని తర్వాత సంబందిత సబ్ డివిజనల్ ఏడిఈ కౌంటర్ సంతకం చేసాక, ఆ సిఆర్ ను డిఈఈ కార్యాలయంలోని ఎడిఎం విభాగంలో అందజేస్తారు.

– నిజామాబాద్, బతుకమ్మ



డిచ్పల్లి ఎంఈఓ జి నరేష్‌కు షో కాస్ నోటీస్ మిడ్ డే మిల్స్ పై

## కమలాపూర్ ఇంచార్జీ హెడ్మాస్టర్ సస్పెన్షన్

6 లో

ఎంఈఓకు షోకాజ్ నోటీసులు

విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పెట్టని డిచ్‌పల్లి మండలం కమలపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంచార్జీ హెడ్మాస్టర్ అమర్ సింగ్ ను సస్పెండ్ చేస్తు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 15 నుంచి 22 వరకు విద్యార్థులకు మధ్యహ్న బోజనం వడ్డించని విషయం పై పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ విషయంలో సిసిఎల్ఎ రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించిన ప్రదానో పాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ కుడా ప్రజావాణిలో పిర్యాదు చేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

ముదిరాజ్‌ల గ్రూప్–ఏ అంశంపై

## ఉపసంఘం అధ్యయనం



2 లో

పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి చర్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

– హైదరాబాద్, బతుకమ్మ



2 లో

## కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబానికి లబ్ధి

వచ్చే వారంలో మాదవనగర్ ఆర్వోబి అంశంపై ఆందోళన చేపడుతామని..

పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్

కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వ కుంట్ల కుటుంబానికి లాభం అయ్యిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. లక్షల ఎకరాల మాగాణి అంటూ రైతులకు ఆశలు కల్పించి తెలంగాణను లక్ష కోట్ల ఖజా నాగా మార్చుకుని కేసీఆర్, తన కుటుంబం జేబులో వేసుకున్నారని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లా డుతూ కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్ లో సుమారు రూ.లక్ష కోట్లు నీటిపాలయ్యా యని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.ఒక ప్రభుత్వం నిర్మాణంలో అవకతవకలకు పాల్పడితే మరో ప్రభుత్వం లోపాలను సరిదిద్దడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.

– నిజామాబాద్, బతుకమ్మ

## పండుగ సాయన్న సాహసాలు స్ఫూర్తిదాయకం

జయంతి వేడుకలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

అణగారిన, బడుగు బలహీన వర్గాల వారి కోసం పండుగ సాయన్న కనబరచిన ధైర్య సాహసాలు, చూపిన తెగువ అందరికీ స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

– నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ

2 లో



# పండుగ సాయన్న సాహసాలు స్ఫూర్తిదాయకం



పండుగ సాయన్న 174వ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ఒక వ్యక్తిగా కాకుండా మహాశక్తిగా మారి ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీరుడు అని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన సాయన్న సాహసం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన కేవలం ఒక్క ముదిరాజ్ వర్గానికే కాకుండా అన్ని వర్గాల వారికి ఆరాధ్యుడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, బీ.సీలకు జనాభా నిష్పత్తి మేరకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కుల గణన జరిపించిందని, కేంద్రం ఆమోదం తెలుపనప్పటికీ స్థానిక సంస్థల్లో బీ.సీలకు మున్సిపల్ మేయర్, చైర్మన్ పదవులను 53 శాతం కేటాయించబడేలా చూశామన్నారు. ముదిరాజ్ లు రాజ్యాధికార సాధన దిశగా పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, భూస్వాములు, జమిందార్ల ఆగడాలు హెచ్చు స్థాయిలో ఉన్న ఆనాటి రోజుల్లోనే పండుగ సాయన్న వారికి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల వారి కోసం చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం వారు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యతోనే అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందని, భావితరాలకు చక్కటి భవిష్యత్తును అందించేందుకు, వారి హక్కులను వారు సాధించుకునేందుకు బాలబాలికలు అందరిని తప్పనిసరిగా చదివించాలని పిలుపునిచ్చారు. మహనీయులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు పాటుపాడాలనే సదాశయంతో ప్రభుత్వం మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ క్రమంలో పండుగ సాయన్న జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ అధికారి సాయికుమార్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, బి.రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కే.రమేష్, మేతుకు శివ, రవిరాజ్, నారాయణ, బీ.సీ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబానికి లబ్ధి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తొలుత అనుకున్న డిజైన్లకు, తర్వాత అమలు చేసిన విధానాలకు మధ్య తేడాలున్నాయని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. జియోటెక్నికల్ అధ్యాయనాలు, నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పద్ధతులపై అనేక ప్రశ్నలు తలెత్తాయని చెప్పారు. 2023లోనే బ్యారేజిల్లో సమస్యలు బయటపడినప్పుడు తగిన మరమ్మత్తులు చేపట్టి ఉంటే పరిస్థితి ఇంత తీవ్రంగా మారేది కాదన్నారు. అనాటి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్య మిచ్చిందని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు అప్పట్లోనే పరిశీలించి, మరమ్మత్తులు, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అయినప్పటికీ సరైన సమయంలో చర్యలు తీసుకలేదని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలు ఎవరి చేతుల్లోనూ ఉండవని, అయితే వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు, పటిష్టమైన నీటిపారుదల వ్యవస్థలు అవసరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీటిరంగంతో పాటు వైద్యం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. పంటల సాగును నిలిపివేయాలని సూచించే ముందు రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించి చెల్లించాలన్నారు. పంటల ప్రణాళిక, సాగునీటి నిర్వహణ, పాత ప్రాజెక్టుల మరమ్మత్తులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదవి విమర్శించారు. నిజామాబాద్ లో కీలకమైన మాదవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ 22న అదనపు అంచనాలు, డిజైన్ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆర్థిక అనుమతుల విషయంలో జాప్యం జరుగుతుదని తెలిపారు. బ్లాక్ సాయిల్ కారణంగా పునాది డిజైన్ లో మార్పులు చేయాల్సి రావడంతో సుమారు రూ.9 కోట్ల అదనపు వ్యయం అవసరమైందని వివరించారు. ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడవని, రోడ్లు, భవనాల శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బిల్లులు పెండింగ్ లో ఉండటం, నిధుల విడుదలలో జాప్యం, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో మిగిలిన పనులు పూర్తి కాకపోవడం సమస్యగా మారాయని పేర్కొన్నారు. అర్సపల్లి ఆర్వోబి పనులు, భూసేకరణ, పెండింగ్ బిల్లులు, మాదవనగర్ నిర్మాణ పురోగతిపై అధికారులు తక్షణమే స్పందించాలని అర్వింద్ కోరారు. రైల్వేశాఖకు సంబంధించిన పనులు పూర్తయిన చోట రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పనులే మిగిలాయని చెప్పారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేస్తామని, వచ్చే వారం మాదవనగర్ ఆర్ వోబి అంశంపై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. బోధన్ ఫ్లైఓవర్లు, ఇతర ఆర్ వోబిల నిర్మాణంలో ప్రతిపాదనలు, అనుమతులు, నిధుల విడుదల వేగవంతం కావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే పసుపు క్వింట్ కు రూ.50 వేల ధర సాధించి చూపిస్తామని గతంలో హామీ ఇచ్చినట్లు ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. అవసరమైతే బాండ్ పేపర్ పై రాసి ఇస్తానని కూడా చెప్పినట్లు గుర్తు చేశారు. పసుపు రైతుల ప్రయోజనాల కోసం తన హామీకి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్రవంతిరెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల గ్రూప్-ఏ అంశంపై ఉపసంఘం అధ్యయనం



నిరుపేదల కోసం జీవితాలను త్యాగం చేసిన పోరాటయోధులు పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ట్యాంక్ బండ్ పరిసరాల్లో ప్రతిష్టించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సాయన్నపై రూపొందించిన పాటలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ-డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేవన్న కారణంగా న్యాయస్థానాలు ఆ ప్రతిపాదనను తిరస్కరించాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన ప్రాతిపదికగా భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ముదిరాజ్‌లను గ్రూపు-ఏ లోకి మార్చడంపై మంత్రివర్గ ఉపసంఘం సమగ్రంగా అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఈ ఉపసంఘం న్యాయనిపుణులు, అధికారులతో సంప్రదింపులు జరిపిన మీదట, మంత్రివర్గంలో చర్చించి ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఇప్పుడు బీసీల లెక్కలు పక్కాగా ఉన్నాయని, పక్కా ప్రణాళికతో సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ముదిరాజ్‌లను బీసీ-ఏ గ్రూపులో చేర్చడం ద్వారా గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలు, అపోహలు ఉన్నాయని, అన్ని వివరాలపై ఆ వర్గాలతో చర్చించి వారిలోని అపోహలను దూరం చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి సూచించారు. స్వతంత్ర భారతదేశంలో ఎవరూ చేయని పని, జనగణనలో కులగణన చేసి చూపించామని, 2024 ఫిబ్రవరి 4న కమిషన్ ఏర్పాటు చేసి సరిగ్గా ఏడాదికి 2025 ఫిబ్రవరి 4 నాటికి కులగణన లెక్కలు చేసి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామన్నారు. ఆ కులగణన లెక్కలే బలహీనవర్గాలకు ధైర్యాన్నిచ్చాయి. అడిగే హక్కును కల్పించింది. ప్రతి ఇంటి తలుపుతట్టి సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. లెక్కల్లో తేడాలు ఉన్నాయని భావిస్తే, ఏదైనా కారణంతో ఎవరి వివరాలైనా నమోదు కాకపోతే, వారి వివరాలను నమోదు చేయించామన్నారు. ఒకటి అరా ఎక్కడైనా తప్పిపోతే లెక్కలను సవరించుకోవడం మన బాధ్యత అని, ప్రభుత్వం ఓపెన్ మైండ్ తో ఉందని, పక్కాగా లెక్కగట్టి సామాజిక న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పక్కా న్యాయం జరగాలన్నదే లక్ష్యమని సీఎం వివరించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం చాలామంది బిడ్డలు ప్రాణాలు కోల్పోయారని, 40 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని గుర్తుచేశారు. దేశంలోనే ఎస్సీ కులాల వర్గీకరణ చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డామన్నారు. ఇలా జటిలమైన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని, ఆలస్యమైనా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాది అని, ఈ జాతి సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు.

నిరుపేదలు పండుగ సాయన్న పేరును జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు. ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై ముఖ్యమంత్రి గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు. గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నామన్నారు. రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించిందన్నారు. 25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు. సర్వాయి పాపన్న గౌడ్, జ్యోతీరావు పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేసినట్టుగానే ట్యాంక్ బండ్ చుట్టూ ఉన్న ప్రాంతంలో దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఈటల రాజేందర్, సలహాదారు హనుమంతరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊగిసలాటలో పదోన్నతులు

13న డిఈఈ : నిజామాబాద్ డివిజన్ లో ఉన్న రెండు లైన్ ఇన్స్పెక్టర్ పోస్ట్ లను పదోన్నతి పై భర్తీ చేసేందుకు సీనియారిటీ ప్రకారం సి ఆర్ కావాలని కె.శేఖర్ (డి-2 లో ఆపరేటర్), కె.జాషువా (డి-4 లో ఆపరేటర్), కృష్ణ (సుభాష్ నగర్), సాయిబాబా (నవీపేట్), శివగణేష్ (నందిపేట్) పేరిట జాబితాను డిఈఈ జారీ చేసారు.

14న **జెఏఓ** : ఇదే డివిజన్ నుంచి డిఈఈ అద్వర్యంలో విధులు నిర్వహించే జెఏఓ సంతకంతో 14 న మరో జాబితాను జారీ చేసారు. ఇందులో కె.వేణుగోపాల్ (డి-5 లో ఆపరేటర్), ఎ.సత్యానారాయణ (డి-4 లో ఆపరేటర్), కె.శేఖర్ (డి-2 లో ఆపరేటర్), కె.జాషువా ( డి-4 లో ఆపరేటర్) లతో కూడిన జాబితాను జారీ చేసారు. డిఈఈ హోదా ఉండాలి గాని, పాలన దృష్ట్యా అధికారి పేరు వాడకూడదనే నిబంధన ఉంది. ఇక్కడ జెఏఓ జారి చేసిన దానిలో డిఈఈ హోదాతో పాటు పేరు (ఎం.డి. ముక్తార్)ను వాడారుడిఈఈ ఇచ్చిన జాబితాకే ఎసరు? డిఈఈ జారీ చేసిన దానిలో ఐదుగురు పేర్లు ఉండగా, మరునాడు జెఏఓ జారీ చేసిన దానిలో నలుగురి పేర్లు ఉన్నాయి. డిఈఈ ఇచ్చిన జాబితాలో నుంచి ఇద్దరి పేర్లను చేర్చి, మరో ఇద్దరి లైన్ మెన్ పేర్లను చేర్చారు. 14 న డివిజనల్ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన జాబితాలో ఉన్న ఒక ఉద్యోగి సుమారు 110 డిడిల కుంభకోణంలో ఇరుక్కోగా, దీనికి శాఖాపరమైన చర్యలలో భాగంగా లైన్ మెన్ నుంచి అసిస్టెంట్ లైన్ మెన్ (ఎఎల్ఎం) పోస్ట్ కు పంపించారు. మళ్ళీ ఏడాది లోపు లైన్ మెన్ గా పదోన్నతి పొంది నగరంలో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మరొకరు ఆపరేషన్ లో లైన్ మెన్ గా చేస్తున్నప్పుడు చేసిన తప్పుడు పనికి గాను సస్పెండ్ అయ్యాడు. ఇంకొకరు తన పరిధిలోని విధులలో ఒకరు చనిపోతే క్రమశిక్షణలో భాగంగా ఇప్పటికి వేతనం నుంచి కోత (డిడక్షన్) విదిస్తుండగా, వచ్చే మార్చ్ మాసాంతానికి పూర్తవుతుందని సమాచారం. ఇలాంటి వారికి సిఆర్ ఎలా ఇస్తారనే చర్చ డివిజన్ పరిధిలో జరుగుతోంది.

**అనుమానాలు:** డివిజనల్ కార్యాలయం నుంచి జారీ కాబడిన రెండు జాబితాలలో ఏది వాస్తవం. డిఈఈ ఇచ్చిన దానిలో పొరపాటు జరిగినట్లయితే మరునాడు జారీ చేసిన దానిపై డివిజనల్ అధికారి సంతకం ఉండాలి.

అలా గాకుండా డిఈఈ పేరుతో సరిపెట్టి, జెఎఓ సంతకంతో జాబితాను బయటకు తీసారు. ఈ విషయం అధికారికి తెలిసి చేసారా..? ఆయనకు తెలియకుండా చేసారా...? అనే అనుమానాలు పవర్ హౌస్ కాంపౌండ్ లోని ఉద్యోగులలో రేకేత్తిస్తున్నాయి.

# ఎల్‌నినో నేపథ్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి

### విద్యుత్, తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

### యాసంగిలో వరి సాగు చేపట్టకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన

అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఎల్‌నినో ప్రభావంను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్ అవసరాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు బదులుగా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా అధిగమించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల విషయమై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం అంతకంతకు తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా, రానున్న పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాసంగిలో వరి సాగుకు నీటి సరఫరా అందుబాటులో ఉండే అవకాశం లేనందున వరి సాగు చేయవద్దని గ్రామగ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. తక్కువ నీటితో, స్వల్ప వ్యవధిలో దిగుబడులు అందించే ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా వరి విత్తుకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే వారికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. రానున్న ఎనిమిది నుండి పది నెలలకు సంబంధించి గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలు, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ పనులపై ముందస్తు అంచనాలు రూపొందించాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు జిల్లాలో ఎక్కడ కూడా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవడం వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తూ, నీటి సరఫరా వ్యవస్థలు సక్రమంగా పని చేసేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

ఆర్మూర్, బతుకమ్మ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని చేపట్టే చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని ఆర్మూర్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి రమేష్ బాబు, ఆర్మూర్ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి ,కనీస వేతనం అమలు జరపకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని. కార్మిక ఉద్యమాల పట్ల ఉక్కు పాదం మోపుతున్నారని, లేబర్ కోడ్లను అమలు జరపటానికి పూనుకుంటున్నారని. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు జరపాలని ,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ,స్కీం వర్కర్లైన అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనాలు 26,000. అమలు జరపాలని డిమాండ్ చేస్తూ ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని కోరుతూ ఈనెల




25 ,26 తేదీలలో మహా ధర్నాను ఇందిరాపార్కు వద్ద నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మహా ధర్నాలో జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుజాత, నాగరాజు, నగేష్ ,రవి, తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దసరా అలయ్ బలయ్

ఇందూర్, బతుకమ్మ : తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని అలయ్ బలై కార్యక్రమాన్నిజిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 14 రంగాలకు చెందిన కార్మిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరై ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచాల వేణు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. కార్మికుల హక్కుల




పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేస్త్రీ సంఘం అధ్యక్షులు కల్లెడ గంగాధర్, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి అరీఫ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గోవా కట్టుట సంఘం కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా తమ్మల చిలకయ్య (శీను), ఉపాధ్యక్షులుగా గుడుమల భాను, కోశాధికారిగా పిల్లి తిరుమల్లయ్య, కార్యదర్శిగా పిల్లి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు రమేష్, మేస్త్రి సంఘం కార్యవర్గ సభ్యులు పెంచాల శ్రీనివాస్, ప్రభాకర్, బాబూరావు షిండే, కూన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కార్మికుల మధ్య ఐక్యతను, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేలా విజయవంతం చేశారు.

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాంతీయ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ప్రాంతీయ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ కోరారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, అదేవిధంగా నగరాల నుంచి తిరిగి గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ ప్రయాణాలను సులభంగా, సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి టీజీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచిందన్నారు. ప్రయాణికులు ఞఞఞ.ఐశ్రంతీఎఎబం.ఱఅ? వెబ్‌సైట్‌ను, అందుబాటులో ఉన్న బస్సు సర్వీసుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణికులు ముందుగానే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా తమ ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రంజిత్ సింగ్, జగన్ మోహన్ గౌడ్, సభ్యులు పద్మ సుభాష్ లు కలిసి పుష్పగుచ్చం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా సేవయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. సొసైటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించాలని సొసైటీ ప్రతినిధులు కోరగా, తప్పకుండా తొందరలోనే రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, భవనం పరిశీలనకు వస్తానని చెప్పారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్నజయంతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కెంపు నాగరాజు,రాష్ట్ర నాయకులు పోతంకల్ లక్ష్మీనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ,యూత్ విభాగం అధ్యక్షులు పెంచల మహేష్, ముదిరాజ్ నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్‌ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న బీ.సీ స్టడీ సర్కిల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం సందర్శించారు. ఇది అద్దె భవనంలో కొనసాగుతుండడంతో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. స్టడీ సర్కిల్ లో ఎంతమంది శిక్షణ పొందుతున్నారు, వారికి ఎలాంటి శిక్షణ అందిస్తున్నారు, ఎంతమందికి ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి, దీని నిర్వహణకు ప్రతీ నెల ఎంత మొత్తం వ్యయం అవుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ కు శాశ్వత ప్రాతిపదికన రూ. 3.65 కోట్లను వెచ్చిస్తూ పక్కా భవనం నిర్మాణం కోసం గంగాస్థాన్ లో 2016 లోనే శంకుస్థాపన చేసినప్పటికీ న్యాయపరమైన సమస్య కారణంగా పనులు చేపట్టలేకపోతున్నారని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి గంగాస్థాన్ లో బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని సైతం సందర్శించి పరిశీలించారు. న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

## స్వామి గోవింద దేవ్ గిరిజీ ఆశీస్సులు తీసుకున్న ఎంపీ అర్వింద్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అయోధ్యలోని 'శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' సభ్యులైన పూజ్య స్వామి గోవింద దేవ్ గిరి జీ మహరాజ్ నీ గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కలిసి వారి దివ్య ఆశీస్సులను పొందారు. ఆయన ప్రస్తుతం మూడు రోజుల పాటు నిర్వహించే 'శ్రీ హనుమాన్ కథ' కార్యక్రమం కోసం ఇందూరుకు విచ్చేశారు. పూజ్య స్వామి జీ ప్రముఖ వేద పండితులు, ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువు. విశేషమేమిటంటే మన నగరానికి ప్రాచీనమైన, అసలైన పేరు 'ఇందూరు' అని ఆయనకు బాగా తెలుసునని అన్నారు. అంతే కాకుండా స్వామిజి ఆ పేరును, దాని ప్రాముఖ్యతను ఎంతో కొనియాడారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడికి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ ని, రాష్ట్ర కోశాధికారిని ఉమాదేవిని టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో జంబి ఆకు (బంగారం) అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర చైర్మన్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, వీరితో పాటు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## పీసీసీ చీఫ్‌ను కలిసిన ఐఎన్టియూసీ నాయకులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఐఎన్ టియూసి నాయకులు మర్యాధ పూర్వకంగా కలిసారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఐఎన్టియూసీ 327 విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నాయకులు ఎడ్ల నాగరాజు, పసుల మనోహర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెణుగోపాల్, పూదరి గంగాధర్ లు టిపీసీసీ చీఫ్ ను కలిసి వినతి పత్రం అందచేశారు. నిజామాబాద్ నగరంలో నిర్మిస్తున్న ఐఎన్ టియూసి భవన నిర్మాణంకు నిధులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అనుబంధ సంఘం కార్యలయం ను ఇప్పటి వరకు యూనియన్ డబ్బులతో నిర్మిస్తున్నామని, నిధుల కోరత ఉందని ఎమ్మెల్సీ ఫండ్ ఇప్పించాలని కోరారు. దానికి టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సానుకులంగా స్పంధించారని తెలిపారు.

# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





### నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతి ఉండదని స్పష్టీకరణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో జిల్లాలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షలు నిర్వహించనుం డగా, పరీక్షా కేంద్రంలో సరిపడా కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూ డాలని, పరీక్షా కేంద్రంలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావుల ేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అభ్యర్థులను లోనికి పంపాలని, ఎలక్ట్రానిక్ ఉపకరణా లను అనుమతించకూడ దని సూచించారు. కాగా, నిర్ణీత సమయానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగు తాయని అన్నారు. మొదటి సెషన్ పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అను మతించ డం జరుగుతుందని, 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని, నిమిషం ఆలస్యం అయినా అనుమతించబ డరని తెలిపారు. సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి మధ్యాహ్నం 12.30 గంటల నుండి లోనికి అనుమతించడం జరుగుతుందని, 2 గంటలకు గేట్లు మూసివేస్తారని కలెక్టర్ వెల్లడించారు. నిర్ణీత సమయం దాటిన మీదట ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి పంపడం జరుగదని అన్నారు. పరీక్షా సమయం ప్రారంభం అయిన మీదట ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి ఎవరూ బయటకు వెళ్లకూడదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎగ్జామినేషన్ డ్యూటీలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి సంబంధించిన బంధువులు ఎవరూ పరీక్ష రాయడం లేదని వారి నుండి ధృవీకరణ పత్రం తీసుకోవాలని కేంద్రం నిర్వాహ కులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, పరీక్షా కేంద్రం నిర్వాహకుడు అయూబ్, తహసిల్దార్ హరికిషోర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక

మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలం గొట్టుముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. 2000-01 బ్యాచ్ విద్యార్థులు.. తాము పదో తరగతి ముగించుకొని 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు (రజతోత్సవం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు మనోహర స్వామి, ఉపాధ్యాయులు సుదర్శన్, పుష్ప, రమేశ్ తో పాటు శ్రీ సాయి రమణ కాన్వెంట్ స్కూల్ వ్యవస్థాపకులు దాదన్నగారి రమణ రావ్, ఉపాధ్యాయులు అల్లూరి భోజన్న, హర్షవర్ధన్, ప్రకాశ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రస్తుత పరిస్థితులను, కుటుంబ నేపథ్యాన్ని సభలో పంచుకున్నారు.




తమ పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని, అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం మనోహర స్వామి మాట్లాడుతూ.. అప్పటి పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులు అభ్యసించలేని విద్యార్థులు ఇప్పుడు తమ పిల్లల చదువు పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. శ్రీ సాయి రమణ కాన్వెంట్ స్కూల్ వ్యవస్థాపకులు రమణరావ్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం తాను ప్రైవేటుగా నడిపిన స్కూలులో ఓనమాలు దిద్దిన విద్యార్థులు తనను, తమ స్కూల్ సిబ్బందిని గుర్తు పెట్టుకొని మరి సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనందంగా ఉందని చెప్పారు. తన దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థుల పిల్లలు ఎవరైనా చదువులో ప్రతిభ కనబరుస్తూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటే వారి విద్యాభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. మ్యాథ్స్ ట్యూషన్ మాస్టర్ ప్రకాశ్ మాట్లాడుతూ.. జీవన ప్రయాణంలో ఎందరో ఎక్కడెక్కడికో చేరుకుంటారని తెలిపారు. తోటి విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని, తాము మాత్రం సాధారణ జీవితం గడుపుతున్నామన్న భావన ఎప్పటికీ రానీయవద్దని చెప్పారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. గురువారం ప్రమోద్ సతీమణికి నియామక ఉత్తర్వుల కాపీని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకునే చర్యల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులకు ( ప్రణిత ) కు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అమరుడైన ప్రమోద్ కుమార్ చేసిన సేవలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువవదని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. దేశం, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం




లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## దోపిడీకి పాల్పడిన నిందితుడి అరెస్టు




పెద్దకొడపగల్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా పెద్దకొడపగల్ మండలం అంజనీలో వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడిన నిందితుడు ఎగడి నవీన్ కుమార్ ను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. సెప్టెంబర్ 30న ఒంటరిగా ఉన్న బాలవ్వపై దాడి చేసి, మెడలోని పసుపు తాడును కత్తిరించి పరారయ్యాడు. టీషర్టు, సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానిక సమాచారం ఆధారంగా నిందితుడినీ గుర్తించారు. అతడి మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అలయ్ బలయ్



హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అలయ్ బలయ్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ లోని ఎగ్జిబి షన్ గ్రౌండ్స్ లో దసరా సమ్మేళనంలో భాగంగా అలయ్ బలయ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా స్నేహపూర్వక వాతావ రణంలో కార్యక్రమం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా అలయ్ బలయ్ నిర్వహించడం కేవలం బండారు దత్తాత్రేయకే సాధ్యమైందన్నారు. వారి సంప్రదా యాన్ని కూతురు కొనసాగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతిని మరిచిపోకుండా ముందుకు తీసుకెళ్లడం గొప్ప పరిణామమన్నారు.

## 27న బీజేపీ ఆధ్వర్యంలో దీక్ష

### రైతాంగానికి సాగునీరు, నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు తీర్మాణాలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ఏకగ్రీవ ఆమోదం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లాలోని తాగు, సాగునీటి సమస్యలు, రైతాంగ ఇబ్బందులు, ప్రజా సమస్యలపై పోరాడాలని జిల్లా బీజేపీ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మాణాన్ని ఆమోదించింది. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తీర్మానాలను ప్రవేశపెట్టగా వాటికి ఇందూర్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తో పాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్-నినో ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా సాగునీరు అందక రైతులు వేసిన పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని, అన్నదాతలను ఆదుకు నేందుకు వ్యవసాయానికి రోజుకు కనీసం 8 గంటల పాటు నిరంత ́ర? నాణ్యమైన త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని,కరెంట్ కోతలు, లో-వోల్టేజీ సమస్యలను పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామన్నారు. ఎల్-నినో ప్రభావం వల్ల నీటి కొరతను సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైనా క్రాప్ హాలిడే ప్రకటిస్తే రైతులకు ఎకరాకు 50 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని తీర్మానించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మాధవ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ?ఈనెల 27వ తేదీ (మంగళవారం) నాడు పెద్ద ఎత్తున దీక్ష?కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ దీక్షలో జిల్లా ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న, భారత్ రెడ్డి, పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నాగ్గొల్ల లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీనివాస్, ప్రమోద్ కుమార్, జ్యోతి, బంటు రాము, నక్క రాజేశ్వర్, బద్దం కిషన్, జిల్లా పదాధికారులు, మోర్చ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ సస్పెన్షన్

ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సిరియస్ గా తీసుకుని అసిస్టెంట్ కలెక్టర్ ద్వార విచారణ జరిపించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఇచ్చిన రిపోర్ట్ అదారంగా ఈ నెల 13న కమలపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ అమర్ సింగ్ పై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన మండల విద్యాశాఖాధికారి నగేష్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రెండు రోజులలో వివరణ ఇవ్వాలని లేకపోతే చర్యలు ఉంటాయాని నోటిసులో పెర్కొన్నారు.

### కలెక్టర్ పేషీ నుంచి ఉత్తర్వులు తోక్కిపెట్టిందేవరు?....

కమలాపూర్ జడ్పీ ఇంచార్జ్ హెడ్మస్టార్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఈ నెల 12న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ పక్షాన ప్రాతినిధ్యం చేయగా స్పందించిన కలెక్టర్ మరుసటి రోజే అనగా 13 న సస్పెన్షన్,షో కాస్ నోటీసు ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి ఉత్తర్వులు ఈరోజు వరకు బయటకు రాకుండా విద్యాశాఖలో తొక్కి పెట్టడం పలు వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చే జారి చేయబడిన ఇంచార్జ్ హెడ్మాస్టర్ సస్పెన్షన్, ఎంఇఓకు షో కాస్ నోటీస్ సంబంధించిన ఫైలు పది రోజులుగా ఏ కార్యాలయంలో (కలెక్టర్ పేషీ,డీఈఓ కార్యాలయం) దాచి ఉంచిన ఘటన పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య, ప్రదాన కార్యదర్శి ఓమాజీలు కోరారు.

## తెలంగాణ రాష్ట్రం జలసిరితో సుభిక్షం కావాలన్నాదే ప్రభుత్వ ధ్యేయం

### ఎంపీడీవో అనంతారావు

ఇందల్వాయి,బతుకమ్మ.. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి రైతు వేదికలో రాష్ట్ర ఆదేశాలనుసారం జలసిరి అవగాహన సదస్సును మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు అధ్యక్షతనలో గ్రామ సర్పంచులు, వివో సమైక్య సంఘ సభ్యులు, పంచాయతీ పంచాయతీ కార్యదర్శులతో జలసిరి అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం - వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు పల్లెల్లో ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ మ్యాజిక్ సోఫికెట్లు,బోర్ వెల్స్ సోఫిట్ లు, ఫారం పాండ్, ఊట కుంటలను, మాలలో 100% పనులు జరిగేలా చూడాలని అవగాహన సదస్సును ఉద్దేశించి సూచించార్ ̄జ ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకొని భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు.ఇంకుడు గుంత ఇంటి నుండి వచ్చే మురుగు నీటిని భూమి లో ఇంకించే విధంగా నిర్మాణం చేపట్టాలన్నారు భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపా రు.పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు పంట కుంటలు ఫారం ఫండ్లు వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. భూగర్భ జలాల మట్టం పెరగడానికి ఎంతగానో సహాయపడుతుందని సూచించారు.వర్షాభావ సమయాలలో పంటలకు కీలక నీటి సదుపాయము కల్పించుటకు ఉపయోగపడుతుందన్నారు. ఊటకుంట(పార్కులేషన్) ట్యాంక్ వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపుకు దోహదపడుతుం దన్నారు. బోరుబావులు,బావులు మరియు చేతి పంపుల్లో నీటి మట్టాన్ని పెంచుతుందని తెలిపా రు.వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యత కాలము మెరుగు పరచుకునేలా చూసుకోవాలన్నారు. బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.వర్షపు నీరు వృథా కాకుండా నేరుగా భూమిలోకి చేరి బోరులో నీటి మట్టం పెరగడానికి దుహదపడుతుందన్నారు.వేసవిలో బోర్లు ఎండిపోకుండా వివరించే అవకాశాలు ఉంటాయన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) వి బి జి రామ్ జి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పంట పొలాలలో వారం పనులు నిర్మించాలనుకున్న వారు పట్టా పాస్బుక్,ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్,జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు,ఎంపీఓ శ్రీనివాస్,సర్పంచ్ల ఫోరం మండల



అధ్యక్షులు బాదావత్ సుదర్శన్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివో సిబ్బంది, ఏపీవో పోశెట్టి, ఐకెపి ఏపీవో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,ఎలక్ట్రిసిటీ ఏఈ, మిషన్ భగీరథ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వాటర్ బాటిల్ వివాదంలో వ్యక్తినీ కొట్టి చంపిన యువకులు

వెబ్ డెస్క్, బతుకమ్మ :అతను ఆ 20 రూపాయల వాటర్ బాటిల్ ను దొంగతనం చేయటానికి ప్రయత్నించాడంట.. దొంగతనం జరగలేదు.. దొంగతనానికి ప్రయత్నించాడు అనే నెపంతో.. నల్గొండ జిల్లాకు చెందిన సాయికుమార్ ను అత్యంత దారుణంగా కొట్టి చంపారు. పెళ్లాం.. ముగ్గురు పిల్లలు ఉన్నారనీ కన్నీళ్లతో వేడుకున్నా కనికరం లేకుండా కొట్టారు. అసలు ఇక్కడ దొంగతనమే జరగలేదు.. దొంగతనానికి ప్రయత్నించాడు అనే కారణంతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ ఘోరం జరిగింది ఏపీ రాజధాని ఏరియా విజయవాడలో. విజయవాడ సిటీ నడిబొడ్డున జరిగిన ఈ ఘోరం ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. కలకలం రేపుతోంది. ఈ పూర్తి వివరాల్లోకి వెళితే..నల్గొండ జిల్లా కేంద్రానికి చెందిన మాస సాయికుమార్(33) ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పని చేస్తూ ఉన్నాడు. వారం రోజుల క్రితం విశాఖపట్నం వెళుతున్నట్లు చెప్పి.. పని చేసే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు సెలవు పెట్టాడు. ఆ తర్వాత మూడు రోజుల క్రితం భార్యపిల్లలకు ఫోన్ చేసి విజయవాడలో ఉన్నానని చెప్పాడు. భార్యకు ఫోన్ చేసిన తర్వాత విజయవాడ సిటీలోని పడమట డొంక రోడ్డులోని ఓ లిక్కర్ షాపు దగ్గర ఉన్న పాన్ షాపులోని ఫ్రిజ్ నుంచి సాయికుమార్ వాటర్ బాటిల్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న పాల వ్యాన్ డ్రైవర్ చూశాడు. అతను షాపులో పని చేసే వ్యక్తికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. వాటర్ బాటిల్ దొంగతనానికి ప్రయత్నించింది ఇతనే అంటూ సాయికుమార్ ను వాళ్లకు చూపించి వెళ్లిపోయాడు పాల వ్యాన్ డ్రైవర్.ఆ తర్వాత సాయికుమార్ ను తన అదుపులోకి తీసుకున్న పాన్ షాపులో పని చేసే శివ శంకర్ తన విశ్వరూపం చూపించాడు. ఎలా పడితే అలా కొట్టాడు. కొట్టటమే కాదు సాయికుమార్ ను ఈడ్చుకుంటూ వైన్ షాపు వెనక ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లాడు. అక్కడ తనతోపాటు బార్ లో పని చేసే అయ్యప్ప శంకర్ తోడయ్యాడు. వీళ్లిద్దరూ కలిసి సాయికుమార్ ను కరెంట్ స్థంభానికి కట్టేసి కర్రలతో కొట్టారు. వీళ్లిద్దరూ కొట్టటం చూసిన పోతంశెట్టి నవీన్, సాయి ప్రణీత్ అనే మరో ఇద్దరు అక్కడికి వచ్చారు.అడ్డుకోవాల్సిన వీళ్లిద్దరూ అడ్డుకోకపోగా.. రవిశంకర్, అయ్యప్ప శంకర్ తో కలిసి సాయికుమార్ ను కర్రలతో కొట్టారు. ఈ నలుగురు రెండు గంటలు కొడుతూ బీభత్సం చేశారు.ఈ క్రమంలోనే బాధితుడు సాయికుమార్ కన్నీళ్లతో వేడుకున్నాడు. నాకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.. నేను చనిపోతే వాళ్లు అనాథలు అవుతారు.. నన్ను వదిలేయండి.. నేను వాటర్ బాటిల్ ధర 20 రూపాయలు ఇస్తానని వేడుకు న్నాడు. వాటర్ బాటిల్ కాజేయాలనే ప్రయత్నం కాదని.. ఫ్రిజ్ లో నుంచి తీసుకుని.. మీరు వచ్చిన తర్వాత డబ్బులు ఇద్దామని అనుకున్నా నని.. దొంగతనం కాదంటూ వాళ్లను వేడుకు న్నాడు సాయికుమార్. అయినా ఏ మాత్రం వినలేదు ఆ నలుగురు. కరెంట్ స్థంభానికి కట్టేసి.. విచక్షణారహితంగా కొడుతూ నవ్వుకు న్నారు. 2 గంటల తర్వాత సాయికుమార్ స్పృహ కోల్పోయాడు. భయపడిన ఆ నలుగురు అక్కడి నుంచి పారిపోయారు. స్థానికుల సమాచారంతో స్పాట్ కు చేరుకున్న పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న సాయికుమార్ ను ఆస్పత్రికి తరలిం చారు. అప్పటికే చనిపోయినట్లు చెప్పారు డాక్టర్లు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు.. సీసీ కెమెరాలు పరిశీలించగా చనిపోయిన సాయి కుమార్ పై ఆ నలుగురు దాడి చేసినట్లు స్పష్టం అయ్యింది. కేసు నమోదు చేసి ఆ నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు పటమట పోలీసులు.

## ఎన్‌హెచ్ఆర్‌పిఎఫ్ నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా నియామకం..

### ప్రజలకు రాజ్యాంగ, మానవ హక్కులపై అవగాహన కల్పించడమే ధ్యేయం

ఇందల్వాయి, అక్టోబర్ 22, బతుకమ్మ సమా జంలో ప్రతీ ఒక్కరికీ మానవ హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే సంకల్పంతో దుంపల సదానంద్ సాగుతున్నారాని సామాజిక సేవను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న ఆయన, విద్య ద్వారా సమాజంపై మరింత అవగాహన పెంపొందించుకుంటూ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారాని .ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎన్ ఎచ్ ఆర్ పి ఎఫ్ ) సంస్థ తరఫున సదానంద్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతల ద్వారా ప్రజలకు మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు, పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు, హక్కులకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు సరైన సమాచారం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.విద్యతో సామాజిక చైతన్యంవిద్య మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సమాజంలోని సమస్య లను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని సదానంద్ విశ్వసిస్తున్నారు. ఈ ఆలోచనతో గత సంవత్సరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పీజీడీహెచ్ఆర్ కోర్సును ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అలాగే సిపిఎఫ్ఎన్ కోర్సును కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ విద్యా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీఎూ) కోర్సును అభ్యసిస్తున్నారు. సామాజిక రంగంపై మరింత లోతైన అవగాహన సంపాదించడంతో పాటు, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి ఉపయోగపడే విధంగా సేవలందించాలనే ఉద్దేశంతో ఆయన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్త

